## క్లుప్తంగా

### 11 సాయంత్రం ప్రచారం ముగించాలి


మాట్లాడుతున్న ఆర్డీఓ రవిశంకర్‌రెడ్డి

శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికలు ఈనెల 13న జరగనున్న నేపథ్యంలో 11వ తేదీ శనివారం సాయంత్రం 5గంటలకు అన్ని రాజకీయ పార్టీల నేతలు తమ ప్రచారాలను ముగించాలని ఆర్డీఓ రవి శంకర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునే ఉద్యోగులు శుక్రవారం సాయంత్రం 5గంటల వరకు అవకాశం ఉందని తెలిపారు.

### అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న వైద్యాధికారి దివాకర్

బుచ్చినాయుడుకండ్రిగ: వేసవిలో వడదెబ్బ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి దివాకర్‌బాబు తెలిపారు. గురువారం మండలంలోని గాజులపెళ్లూరు గిరిజన కాలనీలో వడదెబ్బ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన సమావేశం నిర్వహించారు. సీహెచ్ఓ వేంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

### నైపుణ్యం ఎంతో అవసరం


విద్యార్థులతో మురళి

ఏర్పేడు: జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే నైపుణ్యం ఎంతో అవసరమని ఇంఫాక్ట్ ట్రైనర్ లైఫ్ స్కిల్ కోచ్ సభ్యుడు, సైకాలజిస్ట్ గుండ్లపల్లి మురళి అన్నారు. గురువారం నాగంపల్లి సమీపంలోని ఎస్ఓఎస్ బాలల గ్రామంలో విద్యార్థులకు జీవిత నైపుణ్యాలపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి అనంతరం మంచి కోర్సులను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలను పొందాలన్నారు. సత్యనారాయణ, జీనత్, మునిరత్నం పాల్గొన్నారు.

### ముగిసిన పండరి భజన శిక్షణ


గురువులను సత్కరిస్తున్న ద్రౌపదీదేవి భజన బృందం చిన్నారులు, తల్లిదండ్రులు

పిచ్చాటూరు: పట్టణంలోని ద్రౌపదీదేవి ఆలయంలో 101 రోజులుగా నిర్వహించిన చిన్నారుల పండరి భజన శిక్షణ గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా చిన్నారులు, వారి తల్లిదండ్రులు కలిసి శిక్షణ ఇచ్చిన గురువులు లోకేష్, శివకుమార్, తులసి, శ్రీవాణిని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

### పోలీసు బలగాల కవాతు

నాగలాపురం: ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు గురువారం సాయంత్రం మండలంలోని బీరకుప్పం, నాగలాపురం పట్టణంలో కేంద్ర పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. సత్యవేడు సీఐ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ సామాన్య ప్రజలకు రాబోయే ఎన్నికలు శాంతియుతంగా, ప్రశాంతంగా నిర్వహిస్తామని భరోసా కల్పించడం కోసం కేంద్ర బలగాలు, పోలీసులు కవాతు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం ఎస్ఐ ఓబయ్య, హెడ్ కానిస్టేబుల్ హనీఫ్, రాధాకృష్ణ, సిబ్బంది, సాయికృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

### సుజాతకు అరుదైన అవకాశం


యోగా మాస్టర్ సుజాత

శ్రీకాళహస్తి: నాల్గో జాతీయ యోగా సాధన జడ్జీల ట్రెనింగ్ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో యోగాసన వారి ఆధ్వర్యంలో పంజాబ్ రాష్ట్రంలోని పాటియాలలో యోగాసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి యోగా మాస్టర్లు తమ ప్రదర్శనను అందించారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన అంతర్జాతీయస్థాయి యోగా సర్టిఫికెట్ పొందిన మాస్టర్ సుజాత జాతీయస్థాయి యోగాసన జడ్జీల శిక్షణ కార్యక్రమంలో ఎంపికయ్యారు. జాతీయ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చీఫ్ కోచ్ చంద్రకాంత్ మిత్ర, సెక్రటరీ జనరల్ జైదీప్ ఆర్య ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. శ్రీకాళహస్తికి చెందిన మరో మాస్టర్ భారతి నాట్బార్, ఎంపికైన సుజాత మాట్లాడుతూ జాతీయస్థాయి మాస్టర్స్ ట్రెనింగ్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు.

### గంగమ్మ హుండీ లెక్కింపు

తిరుపతి కల్చరల్: శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలోని అమ్మవారి హుండీ లెక్కింపు ద్వారా రూ.12,24,006 ఆదాయం లభించినట్లు ఆలయ ఈఓ ఎం.మమత తెలిపారు. గురువారం హుండీ లెక్కించారు.

## నేను ఎమ్మెల్యే అయితే..

# ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

- నియోజకవర్గ అభివృద్ధికి అజెండా సిద్ధం చేశా
- సత్యవేడులో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు
- సమస్యల పరిష్కారం కోసం కాల్ సెంటర్
- సత్యవేడు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ వెల్లడి


ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్

వరదయ్యపాళెం: సత్యవేడు నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ తెలిపారు. ఆంధ్ర–తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో ఉన్న సత్యవేడు నియోజకవర్గం నేటికీ అభివృద్ధిలో వెనుకంజలోనే ఉండడం దురదృష్టకరం, దివంగత సీఎం వైఎస్సార్ హయాంలో నియోజకవర్గంలో ప్రత్యేక పారిశ్రామికవాడ ఏర్పాటైనప్పటికీ ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు. గతంలో పని చేసిన ఎమ్మెల్యేలు అభివృద్ధిపై నామమాత్రపు దృష్టి పెట్టడమే ఇందుకు కారణం. వారికి భిన్నంగా తాను నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధిలో ప్రత్యేక ముద్ర వేసుకుంటానన్నారు. నూకతోటి రాజేష్ 'సాక్షి'కి ఇంటర్వ్యూలో ఇలా తెలిపారు. అవి ఆయన మాటల్లోనే..

- నియోజకవర్గ ప్రజలు నన్ను గెలిపిస్తే.. ప్రజలు వారి సమస్యలను స్వయంగా నాకు చెప్పేందుకు ప్రత్యేక కాల్ సెంటర్‌తోపాటు సత్యవేడులో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసి, సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తాను.
- సత్యవేడు నియోజకవర్గంలో నేను ఎమ్మెల్యేగా గెలిచిన తక్షణమే..పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న 50 పడకల ప్రభుత్వాస్పత్రి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్)ని 100 పడకల ఏరియా ఆస్పత్రి స్థాయికి పెంచి, అభివృద్ధి చేస్తాను.
- నియోజకవర్గ ప్రజల రాకపోకల కోసం దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మించేందుకు కృషి చేస్తాను. అలాగే సత్యవేడుకు కూడా బైపాస్ రోడ్డు నిర్మించేందుకు నావంతు కృషి చేస్తాను.
- నాగలాపురం–టీపీ కోట రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరణకు కృషి చేస్తాను.
- నియోజకవర్గంలో ప్రతి శ్మశానవాటికకు రోడ్డు సౌకర్యం కల్పిస్తాం.
- నియోజకవర్గంలో ఏర్పాటైన పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలు స్థానికులకు కల్పించే దిశగా నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తాను.
- ప్రతి మండల కేంద్రంలో స్కిల్ సెంటర్ ఏర్పాటుతోపాటు ఐటీఐ మంజూరుకు కృషి చేసి నిరుద్యోగ యువతకు నైపుణ్యతను పెంపొందించి, పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించేందుకు జాబ్ మేళాలను నిర్వహిస్తాం.
- ఆరణియార్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా ఏర్పాటుతోపాటు ఉబ్బలమడుగు, సద్దికూటిమడుగు, భూపతేశ్వరకోన, ఆరె కోనలను పర్యాటక పరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా.
- మండల కేంద్రాల్లో డ్రైనేజీలు నిర్మించి పారిశుధ్య వ్యవస్థలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తాను.
- బ్రిటీష్ కాలం నాటి సత్యవేడు తహసీల్దార్ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతన భవనాల నిర్మాణానికి కృషి.
- సంతకు వచ్చే ప్రజల కోసం ప్రత్యేక మౌలిక వసతులు కల్పిస్తాం.
- సత్యవేడుకు మంజూరు చేసిన టీటీడీ కల్యాణ మండపానికి నూతన భవనం నిర్మాణం, అంబేడ్కర్ భవనం నిర్మించేందుకు కృషి చేస్తా.
- ఫ్లోరైడ్ సమస్యతో తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాల్లో ఆర్ఓ ప్లాంట్‌ల ఏర్పాటుకు కృషి.
- గ్రామీణ రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతా.
- వరదయ్యపాళెంలోని గోవర్ధనపురం వద్ద లోలెవల్ కాజ్‌వేను హైలెవల్ కాజ్‌వేగా మార్పునకు కృషి.

# బలహీన వర్గాలకు అండగా ఉంటా


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: నియోజకవర్గంలో బలహీన వర్గాలకు అండగా ఉంటానని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మహేష్ కల్యాణ్ సదన్‌లో గురువారం నియోజకవర్గంలోని జంగమ దేవర, దేవాంగుల, కైకాల, బెస్త కులస్తులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో అన్ని కుటుంబాల్లో కూడా సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. నామినేటెడ్ పదవుల్లో కైకాల కులస్తులకు, జంగమ దేవరలకు మొదటిసారి ఆలయ పాలక మండలి సభ్యులుగా నియమించినట్లు తెలిపారు. బెస్త, దేవాంగ కులస్తులకు ఈసారి రాబోయే ట్రస్టు బోర్డు సభ్యులుగా నియమిస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో ఉండే బొజ్జల సుధీర్‌రెడ్డి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బియ్యపు మధుసూదన్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పులి రామచంద్రయ్య, సుధ, ఈశ్వరయ్య, రమేష్, పులి మోహన్‌రావు, బండారు రవి, చలం, పులిరాజా, చంద్రశేఖర్, హేమ, రాజా, శివ, క ఏశవులు, పరంధాముడు, వీరయ్య, చంగయ్య, సుబ్బారాయుడు, ఉదయ్‌కిరణ్, సుబ్రహ్మమణ్యం, కన్నయ్య, నాగభూషణం, కామయ్య, రాజా, లీలావతి, సురేష్, జయశంకర్, రాజేంద్ర పాల్గొన్నారు.


హాజరైన కుల సంఘాల సభ్యులు

# సీఎం జగన్‌తోనే మరింత మేలు


రాజేష్ సమక్షంలో పార్టీలో చేరిన మురళి


పామాంజి కృష్ణకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నూకతోటి రాజేష్

సత్యవేడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రానికి, ప్రజలకు మరింత మేలు చేకూరుతుందని, రానున్న ఎన్నికల్లోనూ ఆయన్నే మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్‌సీపీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ పిలుపునిచ్చారు. గురువారం వెంకటరాజుల కండ్రిగ, ఏఎంపురం, కన్నావరం, జడేరి, అల్లపుగుంట, వానెల్లూరు పంచాయతీల్లో ప్రచారం చేశారు.

**టీడీపీ నేత పామాంజి కృష్ణ వైఎస్సార్‌సీపీలో చేరిక**

సత్యవేడు పట్టణానికి చెందిన పామాంజి కృష్ణ(చికెన్ కృష్ణ) తన అనుచరులు 30 మందితో కలసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్‌ను కలిసి వైఎస్సార్‌సీపీలో చేరారు. గురువారం ఏఎంపురం పంచాయతీలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో నూకతోటి రాజేష్ పామాంజి కృష్ణకు వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తాడిపత్రి పరిశీలకుడు బీరేంద్రవర్మ, మండల కన్వీనర్ కె.సుశీల్ కుమార్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కేవీ నిరంజన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కె. చంద్రశేఖర్‌రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీరెడ్డి, మునిశేఖర్ రెడ్డి, జిల్లా మహిళా సభ్యులు మస్తానీ, మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ సెంథిల్, వ్యవసాయ కమిటీ అధ్యక్షుడు కే.శ్యాంప్రసాద్‌రెడ్డి, సర్పంచులు ఎం. శిరీషా, ఎస్. సుజాత, పి.రమేష్, వి. జయంతి, మునస్వామి, వి.అశాలత, సుధాకర్‌రాజు, రవిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఏ.ధనలక్ష్మి, గురునాథం, వీడీ శరవణన్, కే. బాలయ్య, కే.మోహన్ రెడ్డి, ఆర్. సురేంద్ర, యూత్ వింగ్ జిల్లా నేత ఈ.గోవిందస్వామి, యువత మండల అధ్యక్షుడు వంశీకృష్ణ, శ్రీధర్‌రెడ్డి, ఢిల్లీబాబు యాదవ్, జానకి రామ్‌రెడ్డి, బాలకృష్ణ, మహేంద్ర, వెంకటేశ్వర్లు, ఎంపీ రవి, మణి, మస్తాన్, సోమయ్య, వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య పాల్గొన్నారు.

**చంద్రబాబుకు ఓటేస్తే పథకాలు కట్**

నారాయణవనం: జగనన్నతోనే పేదలకు న్యాయం జరిగిందంటే ఫ్యాన్‌కు ఓటేయండి, చంద్రబాబుకు ఓటేస్తే జగనన్న పథకాలన్నీ కట్ అవుతాయని సత్యవేడు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ పేర్కొన్నారు. ఆయన నారాయణవనం దిగువ సెంగుందన్ వీధి నుంచి ప్రచారం ప్రారంభించారు. వారం రోజుల క్రితం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పార్టీలో చేర్చుకున్న మండలంలోని కల్యాణపురం ముఖ్యనాయకుడు మురళికి వైఎస్సార్‌సీపీ కండువా కప్పి మళ్లీ ఆయన్ని రాజేష్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మండల కన్వీనర్ సొరకాయలు,


పిచ్చాటూరు: ప్రచారంలో నూకతోటి రాజేష్

ఎంపీపీ దివాకర్‌రెడ్డి,అన్నాదొరై, శివశంకర్, మనోహర్, ఢిల్లీబాబు, పళణి, శరవణరెడ్డి, సొరకాయలు రెడ్డి, దొరైరాజ్, ఢిల్లీ, మోహన్, రవితేజ, పాల్గొన్నారు.

**సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించండి**

పిచ్చాటూరు: పట్టణం, అప్పంబట్టు గ్రామాల్లో రాజేష్ ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు చలపతిరాజు, సింగిల్ విండో చైర్మన్ కేటీ హరిశ్చంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి, సర్పంచ్‌లు భూపతి, కిరణ్‌కుమార్, వైఎస్సార్ టీయూసీ మండలశాఖ చైర్మన్ మునిరాజ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వేలు, రమేష్ రాజు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీని మళ్లీ ఆదరిద్దాం


ఊరందూరులో ప్రచారం చేస్తున్న శ్రీవాణిరెడ్డి

శ్రీకాళహస్తి: పేదింటి భవిష్యత్తును ఉన్నతంగా మార్చే వైఎస్సార్‌సీపీని ఆదరిద్దామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి అన్నారు. గురువారం శ్రీకాళహస్తి మండలం ఊరందూరులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బియ్యపు మధుసూదన్‌రెడ్డి కరోనా కష్టకాలంలో ప్రతిపక్షాలు పారిపోతే ప్రాణాలకు తెగించి ప్రజలకు అండగా నిలబడ్డారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలనికోరారు. నేతలు వయ్యాల కృష్ణారెడ్డి, కందాటి ఈశ్వర్‌రెడ్డి, వయ్యాల మనోహర్ రెడ్డి, వేణురెడ్డి, గోపిగౌడ్, రఘు, కేశవరెడ్డి, గంగిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఢిల్లీబాబు, రమాప్రభ, సునీత, లక్ష్మి, నీల, ప్రమీలమ్మ, రుషేంద్రమణి, పద్మ, ధనలక్ష్మి, చక్రాల ఉష, శారద, దీపిక, మాధవి, చెంచులత, మురళి, మధురెడ్డి, నంద, దాము, సురేష్, భాస్కర్, సుబ్బరాయులు, శివకుమార్ యాదవ్, మునిరెడ్డి, పాలమంగళం రవి, మహేష్, హంస, మనోహర్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతోనే ఆర్థికాభివృద్ధి


లబ్ధిని వివరిస్తున్న, బియ్యపు పవిత్రారెడ్డి

- టీడీపీ హామీలు నమ్మి మోసపోకండి
- బియ్యపు పవిత్రారెడ్డి


ఎండీ పుత్తూరులో బియ్యపు పవిత్రారెడ్డి ప్రచారం

ఏర్పేడు: గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో ఆర్థికంగా అభివృద్ధిచెందాయని వైఎస్సార్‌సీపీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఎండీ పుత్తూరు, బీసీ కాలనీ, అరుంధతీవాడ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఆమె ఇంటింటికీ వెళ్లిఇ ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడమే చంద్రబాబు నైజమని, వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని చెప్పారు. జగనన్న సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, సర్పంచ్ మోహనప్రియ, ఎంపీటీసీ సభ్యురాలు పద్మమ్మ, ఉప సర్పంచ్ గౌరీ, వీరరాఘవరెడ్డి, నేతలు రామయ్య ఆచారి, సుబ్రమణ్యం ఆచారి, సుధాకర్‌రెడ్డి, గాలి గుణశేఖర్ నాయుడు, వేణు, బాలాజీరెడ్డి, గాండ్ల శివకుమార్, జ్ఞానేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కరీముల్లా, జీపీ యాదవ్, గాలి రవి, రాంబత్తెయ్య పాల్గొన్నారు.

# జగన్ విజయంతోనే సంక్షేమ పాలన


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

- ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

శ్రీకాళహస్తి(తొట్టంబేడు): వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యరుల గెలుపు కోరుతూ గురువారం ఆయన శ్రీకాళహస్తి మండలం విశాలాక్షినగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. పలువురు నాయకులు, కార్యకర్తలు సిపాయి సుబ్రమణ్యం సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భరత్ రెడ్డి, బాలాజీ, రత్నంరెడ్డి, మురళి, కృష్ణారెడ్డి, బాలాజీరెడ్డి, దాము పాల్గొన్నారు.

**జగనన్నతోనే పేదల జీవితాల్లో వెలుగులు**

ఏర్పేడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేదల జీవితాల్లో వెలుగులని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. బుధవారం రాత్రి సదాశివపురం, శివగిరి ఎస్టీ కాలనీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిందన్నారు. ఫ్యాన్ గుర్తుపై రెండుసార్లు బటన్ నొక్కి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని, తిరుపతి ఎంపీగా మద్దిల గురుమూర్తిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, వీరరాఘవరెడ్డి, నేతలు వడ్లతాంగళ్ బాలాజీరెడ్డి, భాస్కర్‌రెడ్డి, జగదీష్, కుప్పాల వెంకటేష్, శేఖర్ రాజు, రవి, నాథమునిరెడ్డి పాల్గొన్నారు.

### జగనన్నకు అండగా నిలుద్దాం

శ్రీకాళహస్తి (తొట్టంబేడు): రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్నకు అండగా నిలవాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి అన్నారు. గురువారం ఆమె శ్రీకాళహస్తి మండలం అమ్మపాళెం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మండల పార్టీ అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి, సర్పంచ్ అంకయ్య, నీలమ్మ, వైస్ సర్పంచ్ సుజాత, ఏపీసీడ్స్ డైరెక్టర్ కందాటి ఈశ్వర్‌రెడ్డి, నేతలు యుగంధర్‌రెడ్డి, రఘుకేశవరెడ్డి, చంద్రారెడ్డి, రుష్యేంద్రమణి, చక్రాల ఉష, కరుణాకర్‌రెడ్డి, సుధాకర్, వెంకటరమణారెడ్డి, గోపీకృష్ణారెడ్డి, రామసుబ్బయ్య, మునిసుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, పట్టాభి, వెంకటరాఘవరెడ్డి, నాగరాజు, అనురాధ, కమల, భువనేశ్వరి, సుబ్బయ్య, సుజిత, డింపుల్, ఉమాదేవి, శివారెడ్డి, నాని, సిద్ధు, బత్తిరెడ్డి, బత్తిరెడ్డి, పాల్గొన్నారు.


అమ్మపాళెంలో శ్రీవాణిరెడ్డి ప్రచారం

### గురుదక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురుదక్షిణామూర్తికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గురుదక్షిణామూర్తికి పలు రకాల అభిషేక పూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. పాలక మండలి చైర్మన్ అంజూరుతారక శ్రీనివాసులు, ఈఓ ఎస్వీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలి




శ్రీకాళహస్తి: ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని నీర్పాకోట, పీవీ కండ్రిగ, కనమనంబేడు గ్రామాల్లో గురువారం నాయకులు జగన్ కోసం సిద్ధం, మా గ్రామం సిద్ధం, మాబూత్ సిద్ధం కార్యక్రమాన్ని చేపట్టారు. భారీ సంఖ్యలో నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్ని గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ హరనాథరెడ్డి, నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, ఇమామ్‌బాషా, తులసీరామ్, ప్రసాద్‌పాల్, రాజయ్య పాల్గొన్నారు.

**జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం**

శ్రీకాళహస్తి: పట్టణంలోని 18వ వార్డు పరిధిలో వార్డు ఇన్‌చార్జి పఠాన్ ఫరీద్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జోరుగా ప్రచారం చేశారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని, ఎంపీగా మద్దిల గురుమూర్తిని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని వారు కోరారు. నేతలు షాబీర్, పఠాన్ జాఫర్, ఆసిమ్, మీర్జా, కాలేషా, రసూల్, ఫయాజ్, బిలాల్, వహాబ్, అల్లా బఖాస్, ఉస్మాన్ అబ్బులు, అహ్మద్, గౌస్‌బాషా, ముద్దు, రియాజ్ పాల్గొన్నారు.


కనమనంబేడులో సింగిల్ విండో చైర్మన్ హరనాథరెడ్డి, నేతల ప్రచారం




బుచ్చినాయుడుకండ్రిగ: పీవీకండ్రిగ గ్రామంలో.., నీరాకోటలో